గెలిచి వర్ధిల్లుచుండును ॥హల్లెలూయా॥

7. హల్లెలూయ యని పాడుఁడీ- దేవుని బోధ -కులు
సర్వరాష్ట్రంబుల = నెలమి మహిమకుఁ బ్రథమ ఫలమగు-
యేసు రక్షణ వార్తను వెలుఁగువలెఁ బ్రసరింపఁజేయుదు- రిలను
ధృతితో నేర్పుతో ॥హల్లెలూయా॥

8. హల్లెలూయ యని పాడుఁడీ- భక్తులారా - విలపింపవలదు
సుండీ= కలుగ కుండుఁడి సందియంబులు-
గడచు కాలము శీఘ్రమే -కలుగు మీకు సమాధి మిమ్మును
గౌఁగలింప నెమ్మది ॥హల్లెలూయా॥

9. హల్లెలూయ యని పాడుఁడీ - గోధుమ గింజ వలె బ్రఁతుకుదురు
మీరలు =ఇల ప్రభువు తన పంటఁ గూర్పను -నేగుదెంచును
జివరను తొలఁగఁ జేయును గురుగులను గో - ధుమల నుండి
నిజముగా ॥హల్లెలూయా॥

-కడియం గాబ్రియేలు

4. శిలయు ముద్రయు బలిమికావలి–గలిబిలాయెను రాత్రిలో =ఇలయు
పరమును కలుసుకొనియెను–గలుపు నొందిన క్రీస్తులో॥ ॥క్రీస్తు॥
5. మృతులు నీదగువార లందరు–బ్రతికి లేతురు సత్యము= ప్రేతలను
జీవింప జేయును– పృథివి క్రీస్తుని విజయము॥ ॥క్రీస్తు॥
6. స్తుతియు మహిమయు ఘనత నీకె–స్తుతికి పాత్రుడ రక్షకా= స్వంత
రక్తము చిందితివి నా–స్వామి యిదెనా యంజలి॥ ॥క్రీస్తు॥

–బి.సూర్య ప్రకాశరావు

## 220 క్రీస్తుని పునరుత్థానము

రా–తోడి (చాయ: వారు భాగ్యవంతు లౌదురు) తా–ఆది

యేసు పునరుత్థానమాయెను–చావునొంది క్రీ–స్తేసు పునరుత్థాన
మాయెను= యేసు పునరుత్థానమాయె–దాసులెల్ల నుతింప వింతగ
భాసురంబుగ భక్తులన్నర– వాసులుగఁ దాఁజేయు నిప్పుడు ॥యేసు॥

1. భేదపడి యా సిల్వమీఁదను–దుష్టాత్ములాయన–నాదరంబుగఁబట్టి
మోదను=పాదుకొని ప్రేమన్మతిన్పరి–పంది జనుల గావుమంచును–
సాదరంబుగ వేఁడె తండ్రిని–శత్రులను రక్షింప నిప్పుడు ॥యేసు॥
2. దుష్టజను లేతెంచుచున్నారు–నన్నుఁబట్టి చాలఁగ–గష్టపెట్టఁ
దలంచుకొన్నారు=విష్టవంబున సిల్వమీఁదను–వేదన క్రూరముగ బెట్టుచు–
భ్రష్టులై నను బాసిమీరిఁక–పారిపోయెదరంచు నిప్పుడు ॥యేసు॥
3. ఆ మహిన్పరి శుద్ధవంతుఁడై–జన్మించె దేవుని–నీమమందున
నీతిమంతుఁడై= యీ మహిని బోధింప దోష వి–హీనుఁడైన నిరపరాధిని–
స్వామి ద్రోగ నెంచి యూదులు –చంపి పూడిచిప్టె నిప్పుడు ॥యేసు॥

–మిక్కిలి నమూయేలు

3. మే మజ్ఞానాంధకారమునకు-మునిఁగితిమి గాన-చెదరఁగఁ జేయు మంధకారము=పామర జనులకుఁబేర్మితో నొసఁగు సు-జ్ఞాన ప్రకాశము నిల్పుము మాలో ॥దైవాత్మా॥

-మామిళ్ళ యెషయా

## 239 పరిశుద్ధాత్మకొరకుఁ బ్రార్థించుట

రా-ముఖారి (చాయ: యేసు కరుణ) తా-ఆట

ఆత్మా నడుపు స-త్యము లోని కిపుడే-యాత్మా నడుపు=ఆత్మా నీ సాయంబు-నధికంబుగా నిచ్చి-ఆత్మానందముతో దై-వారాధనమున ॥కాత్మా॥

1. ఘోర కలుషంబుల-దూరముగాఁదోలి= పారమార్థిక బుద్ధిఁ-గోరు నట్టులను ॥నాత్మా॥
2. అంధత్వంబు వలన-మందమై యుండు మా=డెందంబు లెల్ల నీ యందు వెలుఁగుటకు ॥నాత్మా॥
3. నిర్మల హృదయంబు-నిరతంబు మాకిచ్చి=కూర్మిన్ నీ వరములం-గూర్చి దీవించి ॥యాత్మా॥
4. సకల మానవులతో -అకలంక శుభవార్తఁ=బ్రకటించు బలజ్ఞాన-నిక రంబు నిచ్చి ॥యాత్మా॥
5. దీవించి పంపు మో-దైవాత్మ మమ్మును భావజ్ఞాన మొసంగి-ప్రభు సేవలోన ॥నాత్మా॥

-తూలూరి కోర్నేలియస్

1. ధరణిలో నహరోను- తలనుండి దిగజారు=పరిమళ తైలంబు-వలె నద్ది తనరారు ॥నెల్ల॥
2. వెలయు సీయోను కొం-డలపైకి దిగివచ్చు==నల హెర్మోను మంచు-వలె నద్ది చెల్వారు ॥నెల్ల॥
3. తరతరం బాశీర్వా-దము నిత్య జీవంబు=స్థిరముగా నందుండ-సెలవిడెను దేవుండు ॥ఎల్ల॥
4 జనక తన యాత్మకును-ఘన మహిమ మగు గాక-ముసు పిప్పుడున్ యుగ-ముల కగును గా కామేన్ ॥ఎల్ల॥

మల్లెల దావీదు

## 261 ఐక్యత

రా-ఖరహర ప్రియ (చాయ: తన యక్రమములకు) తా-ఆది

సమకూర్చుము తండ్రి-క్రైస్తవ-సభలో నైక్యతను-ద్వరలోఁ=దమ ప్రియ
కొమరుఁడు- శ్రమలకుఁ బూర్వం-బమితాసక్తితో-నడిగిన విధమున

1. దేశము రక్షణకై-తండ్రి దేవుని మహిమార్థం-నిజముగ=వాసిగఁ గూర్పను-భాసుర ఐక్యం-వాశతో నిన్నిటు - నడుగుచునుండఁగ ॥ సమ॥
2. యేసుని నామమునన్-మమ్ముల - నేకముజేయు మిఁకఁ-దండ్రి= నీ సిలువను జూ-చుచు మే మిలలో-వాసిగఁబ్రేమతో-వర్థిల్లుటకై ॥సమ॥

-సరెళ్ళ సమూయేలు సుబ్బయ్య

## 262 క్రైస్తవ సంఘ బాధ్యతలు

రా-అహిరి (ఛా: యేసువంటి ప్రియ బంధుడు) తా-ఆది

ప్రభు క్రీస్తుయేసు ప్రేమించె సంఘమును-పరిమళ వాసనగా నుండ=
ప్రభువు చిత్తమును పరిగణించె -సంఘమ నీ బాధ్యత గాదా? ॥ప్రభు॥

1. దేవుడిచ్చు బహుమానమె బిడ్డలు-గర్భఫలమె మన కిడు=స్వాస్థ్యం ఇంపుగ ప్రతిష్ఠింపను వారిని-సంఘమ-నీబాధ్యత గాదా ॥ప్రభు॥
2. యువకులు రేపటి సంఘము నందున-నాయకు లౌదురు నయముగను=పావనులుగ నిలఁజేయను వారిని-సంగమ-నీ బాధ్యత గాదా? ॥ప్రభు॥

4. యేసు తనదు బల్లమీదcను-సుజీవ మిచ్చు- నెల్ల నష్టములు నశించును= భాసురముగ మోక్షమున ని -వాసివై శ్రీ యేసుతోడ -ఈ సుభోజనంబు దినుట - కాశీర్వాదముల నొసంగు ॥మనస॥

-రావూరి దావీదు

## 277 ప్రభువు బల్లను సమీపించు యోగ్యతకు ప్రార్థన

రా-భాగేశ్వరి తా-చతురశ్ర ఏక

ఓ దయానిలయా! ప్రభువా! మా-కున్న స్వనీతి-బలముగాక=నీ దయాహృదయంబె నమ్ముచు-నీదగు బల్లను జేరc దెగించితి ॥ఓదయా॥

1. లేదు యోగ్యత బల్లకు దిగువ-లేకిని నేరుకొనcగ నయినన్-మాదుగతిc గరుణించియు నెపుడు మార్పులేని ప్రభుండ వైతివి ॥ఓ దయా॥
2. ఓ ప్రభుండా! కావున మా పా-పోద్భూతంబగు శరీరాత్మల=నీ ప్రియంబగు క్రీస్తు తనువున-నెత్తుటc బరిశుద్ధమగు నట్లు ॥ఓ దయా॥
3. ఆయన మాలోc బరగను మే-మాయనలో జీవింపగను=నీ యుగాం తము దాcక నేకత-నీతో జీవించులాగుననో ॥ఓ దయా॥
4. యుక్తముగా నాయన మాంసమును-నోరెముగా భుజియింపను దన దగు=రక్తము మేమందఱమును ద్రావను-రాగం బడరcగ దయచేయుము ప్రభు ॥ఓ దయా॥

-మొలతాటి నిత్యానందము

## 278 జీవాహారము

రా-ముఖారి (చాయ: నాకై చీలిన యుగయుగముల) తా-ఆది

జీవాహారమ రమ్ము-చిరజీవాన్నము నిచ్చి-జీవిత క్షుద దీర్చుము= జీవనపథములో-చీకటి పడువేళ-జీర్ణించు కొనిపోవు-జీవితాశలcబెంచ ॥ జీవా ॥

1. విందు గృహమునకేగి- వీక్షింతు భ్రమతో నీ-వివిధసుభోజ్యంబులన్- విచ్ఛిన్నమైన నీ- విమలదేహపు విందు-వికలంబౌ మనసుతో-వినుతించి తినుచుందు ॥జీవా॥

4. ప్రభు భుక్తి నెవcడు దై-వభయంములేక య-నుభవించు వానిక-
శుభమౌ నా మీcద=విభవంబు దొలcగు రో-గభయంబు చేకూరు-
శుభ మవ్వానికి నెపుడు-లభియింపదని తెలిసి ॥మన యేసు॥
5. మిము మీరె తగురీతి-గమనించి పరిశోధ-నముచేసికొని మీ పా-పము
లొప్పుకొనుచు-నమితార్తిcబశ్చాత్తా-పముc బొంది యీ విందు-
క్రమముc బాటింప క్షే-మము మీకు సిద్ధించు ॥మన యేసు॥
6. దురితాంధకార భా-స్కరుcడు సద్గురుcడేసు- పరమవిందున కిదియను
- ప్రాసంబని యెఱిcగి=ఉరణశాబకరక్త-సరి దంతఃపరిపూతాం-
బరులైసత్కార్యత-త్పరులై బంధురమతులై ॥మనయేసు॥

- దాసరి మోజెస్

## 283 పరిశుద్ధ సమభాక్త్యము

స్తోత్రార్పణ నర్పింతము -జప- ధూపము వేసి కీర్తింతము=పాత్రుండైన
శ్రీ యేసుcడు -పరమ -భోజనాంశమైనందున ॥స్తోత్రార్పణ॥

1. కృతజ్ఞతా స్తోత్రంబులన్- దేవ -కృపార్థంబై చేయుదము =క్షితి నాతండు
బలి నియ్యcగాc- పుట్టె-నూతనంపు నిబంధన ॥స్తోత్రార్పణ॥
2. పాపములన్ని హరించెను- మా- ప్రభు వగు యేసు సురక్తము యేపుగ
దీనిc దలంచుచు-నిcక-నెన్నడు యేసుని భజింతము ॥స్తోత్రార్పణ॥
3. చావునుండి రక్షించెను- స-జీవులలో లెక్కించెను= దేవుని కింక
నర్పింతుము- స-జీవార్పణ బలిగను ॥స్తోత్రార్పణ॥
4. పుణ్యరక్త శరీరముల -లోc- పాలొందు మన మందరము=అన్యులము
కానేరము -దై- వాన్యోన్యంబు నొందినాము ॥స్తోత్రార్పణ॥
5. మరణశ్రమల స్మరింతము- ప్రభు- తిరిగి వచ్చు పర్యంతము=ధర నా
యేసు మరణంబును యిcకc- చిరకాలంబు జాటింతము ॥స్తోత్రార్పణ॥

## 296 నమ్మినవారికి రక్షణ

రా–ముఖారి (చాయ: పాపము దలcచు సుమీ) తా–ఆది

నమ్మరె నరులార–యేసుని–సమ్మతిగాcజేరి= నమ్మిన వారల నిమ్ముగ
బ్రోచును–సొమ్ముగ తను జేర్చి ॥నమ్మరె॥

1. యేసు క్రీస్తు కంటెc–పోషకు–లెవ్వరు లేరుసుమీ=దోషుల తన
దాసులుగాc దీసియు– దోసముc బాపు సుమీ ॥నమ్మరె॥

2. నరకము నొందక మీ–రయ్యో–నరకము బాధ సుమీ=న్యాయము కాదు
సుమీ నరులారా–నష్టము మీకు సుమి ॥నమ్మరె॥

3. తండ్రి కొమరుcడు విమ–లాత్ముడు–త్ర్యేక దేవుండు=తండ్రివలెను
మనలను పాలించును– తండ్రిగ నమ్ముదము ॥నమ్మరె॥

4. ధరణిలో నొకcడైన –చూడరె–ధన్యుడు లేcడనుచు=దీర్ఘ దర్శి దావీదు తెల్పె
నిటు–దీనుల కందటికి ॥నమ్మరె॥

5. ప్రభు మన పాపముకై–ప్రాణము –బలిగ–నిచ్చెనుగా=పాపము మోసెను
మృతియై లేచెను–పాపులc బ్రోచుటకై ॥నమ్మరె॥

6. దేవసుతుని రక్తం – అబ్బిన–ద్రోహుల కతి ప్రియము=పావన
మొనరించును పాపికి నిcక –జీవనమై యుండున్ ॥నమ్మరె॥

–గెల్లా రామయ్య

## 297 యేసు క్రీస్తును కొలుచుట

రా–ముఖారి తా–ఆది

యేసు క్రీస్తుని గొల్వ రన్న– యీ జగతిలోన–నెవ్వరు లేరు వాని
కన్న=యేసుని వాక్యము–ఎవ్వరి కబ్బునో–దోసము విడి పర–వాసము
దొరకును ॥యేసు॥

2. ఘోరమైన పాప-భారంబు మోయుచు-దారిc గానక తారు-మారులైన
నరులc-గూరిమితోc బిల్చును-నారక బాధ-లూరక దొలగించుచు-
నీరసులంచు-భారంబు తా మోయుచు=నోరి మధికముcజూపి-నేరంబు
బాపి శృం-గారమైన మోక్ష-ద్వారమై యున్నాcడు ॥రారె॥

3. కారుణ్యుడును నిర్వి-కారుcడు దురితోప-కారుండు శుద్ధాలం=కారుండౌ
యేసుని-నే రీతిగా వింటియో-యా రీతిని మో-క్షారామమునcజూతుము
సార వాక్య-ధోరణిన్ బడిపోదము= దారుణంబగు శ్రమలు-బారుబారుగా
నున్న-పోరి దాcటి ప్రభునిc-జేరి సుఖింతము ॥రారె॥

4. ఆ రమ్యపురిని బ్రే-మారగించుచు నిత్య మారోగ్యమునకు బొంది
సారెసారెకుc ప్రభుని- నారావముగా స్తోత్రము-చారుతర దే-వారాధనముc
జేతము-నోరార నా-పేరు నే పూజింతము=దూరస్థులై యున్న -వారలం
దన రక్త-ధారోదకముచేc జే-కూరునట్లుగcజేయు ॥రారె॥

-భేతాళ జాన్

## 301 రక్షణాహ్వానము

రా-శ్రీరాగము తా-త్రిపుట

రారో జనులార-వేగముcగూడి-రారో ప్రియులార-శాశ్వతమైన -ఘన
రక్షణc జేర=సారాసారముల్=సమ్మతిగాc జూచి-ధీరత్వమునc క్రీస్తు-జేరు
దారిc గోరి ॥రారో॥

1. అనుమానము లన్ని మీరలు మాని-అద్యంతములేని=కనికరము
చేత మనల రక్షింపను-దన జీవము నిచ్చు-ఘనునిc క్రీస్తుని గొల్వ ॥రారో॥

2. మన పాపము లన్ని-మోయను దే-వునిచేc బనిc బూని=మనుజావ
తారుcడై -వినుట కద్భుతమైన-పనులెన్నో చేసి సి-ల్వను బడిన ఘనుc జేర
॥రారో॥

5. దుష్టులు ననుఁ గని-దూషణ నుడువులు-దగ్ధము లనక-దూరిన నా-
ఇష్టుడు వడసిన-యిడుములు దలఁచి=యించుక పగ మది-నెంచను నా
॥యేసు॥

## 303 కాలము గతించిపోవుచున్నది

రా-జంఝూటి తా-త్రిపుట

పోయెఁగ పోయెఁగ-కాలము వెళ్లి-పోయెఁగ=మాయ సంసార
సం-పదఁ గూర్ప మరిగి-యాయు వంతయు వ్యర్థ-మై పోయెఁ దరిగి
॥పోయెఁగ॥

1. ఇలలో నెందరు నీతో-నీడైనవారు=కలఁగాంచి మేల్కొన్న -గతి మడసి
నారు ॥పోయెఁగ॥
2. జల బుద్బుదము కంటె-చులకని బ్రదుకు=దలపోసి దీని యా-శలు
గొయ్యి వెదకు ॥పోయెఁగ॥
3. ఎన్నాళ్లు సుఖపెట్టె-నెరవౌ నీ మేను=కన్ను మూసిననాఁడె-కాటి
పాలౌను ॥పోయెఁగ॥
4. మద మత్సరముల వెం-బడి గూడి నీవు=హృదయాభిమానము-వదలు
కొన్నావు ॥పోయెఁగ॥
5. చెడు దుర్గుణముల పో-షించుట విడువ=గడబాట్లు వీ కనులు-
గానంగ లేవ ॥పోయెఁగ॥
6. జవ్వన బలముచే-క్రొవ్వుచు నీవు=నవ్వులాటల ప్రొద్దు-నడిపి యున్నావు
॥పోయెఁగ॥

-పురుషోత్తము చౌధరి

## 304 రక్షణ మార్గము

రా-సౌరాష్ట్ర తా-అట

వినరే యేసుక్రీస్తు బోధ-మదిని-గొనరే యాతని సత్య బోధ-వినిన
యేసుని బోధ- విశ్వాసమున మీరు-గొని యెదరు నిజముగ-గొప్ప
భాగ్యంబులు ॥వినరే॥

1. దారి దొలఁగి యున్న-వారె నెల్లను-బ్రోవఁ-గోరి వచ్చితి నంచు-కూర్మి
యేసువు తెల్పె ॥వినరే॥

4. కప్పుకొనకయే నీ–యెదుటఁ–గలుష మొప్పుకొంటి= నొప్పుకొందు
నను‌కొంటి నక్రమ–మోర్పుతోడఁ బాపము మన్నించితి ॥తన॥

5. కావున నీ సంద–ర్శనపుఁ–గాలమందు భక్తుల్=భావము రంజిల నినుఁ
బ్రార్థింత్రు ప్ర–వాహంబులు వారలపైఁ బొరలవు ॥తన॥

6. దాగు చోటు నీవే శ్రమలను–దప్పించెద వీవే=వేగ విమోచన
గానంబులతో–విడువక నీవే యావరించెదవు ॥తన॥

7. నాకుపదేశింతు–మార్గము–నాకును బోధింతు=నా కాలోచన నీఁజెప్పెదవు–
నా మీఁదను దృష్టించి సతంబును ॥తన॥

8. జ్ఞానము లేనట్టి– గుఱ్ఱమ–ట్టైనను ఖరమువలె–నైనను మీరుండకుఁడవి
కళ్ళెము–తో నెంతో బిగియింపఁబడవలెఁ ॥తన॥

9. కలుగు ననేకములౌ–వేద–నలు కడు భక్తి విహీ=నులకు నమిత కృప
దేవుని విశ్వా–సులఁజుట్టుకొని యుండు నిజంబుగ ॥తన॥

10. సంతోషించుఁడి–నీతి –మంతులార సత్య=స్వాంతులార మీరంద
ఱత్యంత–సంతోషంబున గానముఁజేయుఁడి ॥తన॥

11. జనక తనయ పరిశు–ద్ధాత్మ–కును మహిమము గల్గు=మును పిప్పుడు
నెల్లప్పుడు యుగ యుగ–ములకును దనరారునుగా కామేన్ ॥తన॥

–మల్లెల దావీదు

## 338 పాపము మీఁది క్రీస్తుని విజయము

రా–అఠాణ తా–అట

యేసుఁడు రాఁగన్–జేసిన దోషము=నాశన మాయెన్ ॥యేసుఁడు॥

1. చింతలు పోయెన్–వింతగ నాకున్=జెంతకుఁజేర్పఁగ–సంతసమాయెన్ ॥యేసుఁడు॥

2. సిలువను మోసెన్–గలువరి మెట్టన్=చెలువుగఁబాపవు–బలువును
దించెన్ ॥యేసుఁడు॥

3. శిరమున ముండ్లున్–గరమున మేకులున్=స్థిరముగ నాటఁగ
బరమును జూపెన్ ॥యేసుఁడు॥

1. వేచి ప్రార్థించి యుద్ధము సలుపు-వీరాకృతి బోరుము-వే జయము కలుగు నని యెంచకుము=ఏచుచుఁబ్రతిదిన-మేసట బోరుచు-యాచించి గురు-స-హాయము బొందుము ॥నా యాత్మ॥
2. జయము నొందితి నని తలఁపకుము-సౌఖ్యమునకై స-మయ మపే క్షించి కూర్చుండకుము= నియమిత మకుటము-నీ వొందువరకు -నిర్భర యుద్దము-నిలువదు నమ్ముము ॥నా యాత్మ॥
3. పోరు పోరాడు నిను మరణము-దేవుని యొద్దఁజేరు దనుక వీడకు రణము=శ్రీరమ్యుని ది-వ్యారామంబునఁజేరి సుఖింపఁగఁ-జేకొని నిను విను ॥నా యాత్మ॥

-పంతగాని పరదేశి

## 365 క్రైస్తవ యుద్ధ ప్రేరణము

రా-శహన తా-ఆది

లే లెమ్ము క్రైస్తవుఁడా- నీలో మేల్కొని-లేలెమ్ము క్రైస్తవుఁడా-నీలో మేల్కొని

1. విడువకు యుద్ధము-నుడువకబద్దము=యొడయుఁడు నీకడ-నుండును బాయఁడు ॥లేలెమ్ము॥
2. విడువకు ధైర్యము -వదలకు కవచము-సదయుఁడు క్రీస్తుడు-సత్వల మిచ్చును ॥లేలెమ్ము॥
3. బెదరకు మేరికి-వదలకు దారిని=నది యిది కానిది-యాత్మను బెట్టక ॥లేలెమ్ము॥
4. ప్రార్థన సారము-వర్థిలఁగోరుము=సార్థక కాలము-వ్యర్థము చేయక ॥లేలెమ్ము॥
5. భావములోనన్-దేవుని ప్రేమన్=నీవది వేఁడుచు-నెమ్మదిఁగూడుచు ॥లేలెమ్ము॥
6. యేసుని సిలువ-నెదుట బెట్టుకో= మోసము నొందవు-యేసుని కాపున ॥లేలెమ్ము॥

-పురుషోత్తము చౌధరి

2. నమ్మకమునఁ జెడు-నరులను గానము-నమ్మక చెడుదురు-నరు
లయ్యో=ఇమ్మహి సకల శు-భమ్ములు గలుగును-సమ్మతి వెతకcగ-
శాశ్వత రాజ్యము ॥విశ్వాసముతో ॥

3. వెతకెడు వారికి-వెసc గృపc జూపును=గతిc గని వేదం-గాc దెరచున్=
సతతము యేసుని-చక్కని పేరట-హిత మతి వేcడcగ-నెంతయు మేలగు
॥విశ్వాసముతో ॥

4. బల మేమియుc గనc బడ దాహ నే-సలిపెడు భక్తిని-సత మనుచు=
నలయకు నేలను-నావగించ మరి నిలిపినc జెట్టయి-నింగికి నెదుగదె
॥విశ్వాసముతో ॥

5. అవిశ్వాసమున-నతి భీతులచే-నవిసి క్రుంగ నగు-నే మనసా=భువిc
బాపాత్ములc బ్రోచెడు ప్రభు కృపc-జవిcజూడుము నుతి-సల్పుచు
వేగమే ॥విశ్వాసముతో ॥

-ఎ. జెఖర్యా

## 389 విశ్వాస ఫలితములు

రా-జంఝూటి తా-అట

విశ్వాస ఫలితములు-విశదమ్ముగా నీకు-వివరింతు విను క్రైస్తవా=
విశ్వాస వంతునికి-విశ్వమ్ములోపల మ-వశ్యమ్మొదవు క్రైస్తవా ॥విశ్వా॥

1. ఫలములన్నిటిలోన-ప్రాముఖ్యమైనట్టి-ఫలమది పాప క్షమమే=విలువైన
యీ-ఫలము-గలుగు నరునికి ముక్తి-దొలcగ దతనికి క్షేమమే ॥విశ్వా॥

2. దానములలోను ప్ర-ధానమనబడు సమా=ధానమును గల్గించును=
మాని తమ్ముగ సమా-ధానమును భువి దివుల-మహితుతో గల్గించును
॥విశ్వా॥

3. నరక పాత్రులమైన-నావంటి నీవంటి-దురిత జీవుల కెల్లను=
గొఱతలన్నియు దీర్చ-నిరత జీవము నియ్య-నిశ్చయమ్మిది చెల్లును
॥విశ్వా॥

2. దిక్కులేని యాత్మకు
వేఱే ప్రాపు లేదిఁక
ఒంటిగాను విడ్వక
నన్ను నాదరించుమీ
నిన్నె నమ్మి యుంటిని
నీవె నా సహాయము
కాపు లేని నా తలన్
కాయుమా నీ నీడను

4. పాపమెల్ల మాన్పఁగా
నీదు ప్రేమ చాలును
మాన్పు నీళ్లు నాయెదన్
శుద్ధి చేయఁగా నిమ్ము
నీవు బ్రత్కు టూటపు
త్రాగనిమ్ము నిదరిన్
పుట్టి నాదు నాత్మలో
నెల్ల ప్రొద్దు పారుమీ.

–చార్లెస్ వెస్లీ. అను: ఐ.న్యూవెల్.

## 409. *Rest of the weary*

1. మా శ్రమ లన్ని తీర్చితివి
మాకు విశ్రాంతి నిచ్చితివి
మహిమ నీకుఁగల్గెడును
మిత్రుఁడవైన రక్షకుఁడా!

2. సందియ మంతఁ దీర్చితివి
పూర్ణ విశ్వాస మిచ్చితివి
మహిమ నీకుఁ గల్గెడును
మిత్రుఁడ వైన రక్షకుఁడా!

3. కన్నీళ్ళు నీవు తుడ్చితివి
మాకు సంతోష మిచ్చితివి
మహిమ నీకుఁ గల్గెడును
మిత్రుఁడవైన రక్షకుఁడా!

4. నీ చరణంబు నమ్మితిమి
కరుణఁ జూపి ప్రోచితివి
మహిమ నీకుఁ గల్గెడును
మిత్రుఁడ వైన రక్షకుఁడా!

–జాన్ మాన్సెల్ ;అను: బర్నార్డ్ లూకాస్

## 410 *Art thou weary, art thou languid?*

1. అలసటపడ్డ నీవు
దేవోక్తి విను
'రా, నాయొద్ద, సువిశ్రాంతి
పొందుము'

2. నేను చూచు గుర్తు లేవి
వానికుండునా?
'ప్రక్కగాలు సేతులందు
గాయముల్'

4 నన్నుఁజేర్చుకొమ్మనంగన్
జేర్చుకొనునా?
'ఔను లోకాంతంబు దాఁక
చేర్చును'

5. వాని వెంబడింతు నేని
యేమి లాభము?
'పాప దుఃఖ కష్టములు
వచ్చును'

4. యేసు నీవే నాకు సర్వము-నీదు-దాస జనుల లేవనెత్తుము=నీ సుబల మిమ్మో-యేసు రోగులకు-వాసిగా౦జీకు-వారలను నడ్పి ॥యేసూ॥
5. నావంటి ఘోరపాపి యేడి-యేసు-నీవంటి పరిశుద్ధు౦డేడి=కేవలము సత్య-భావముతో నిండి-నీవు కృపగల-దేవు౦డవు స్వామి ॥యేసూ॥
6. నీదు కృపా బాహుళ్యమందు-యేసు-నాదు పాపము గప్పుకొందు= సాదరంబగు-నీదు మాటల-మోదమున శుద్ధి-పాదుకొననిమ్ము॥యేసూ॥
7. నీవు నిత్యజీవపు టూటపు-నాకు-జీవజలంబు నిచ్చి కావు=మీవు నా యెదలో౦ గావ౦గ లేచి- జీవపదవికి౦ ద్రోవ దీయుమా ॥యేసూ॥

-మత్తయి సమూయేలు

## 420 క్రీస్తు కరుణ యందాశ్రయించుట

రా-ముఖారి తా-అట

యేసు కరుణ-యిదియే మా శరణు-యేసు కరుణ॥

1. యేసుని కరుణ-యిదే మాకు శరణ ని-యాసతో నమ్మిన-యధముల కెల్ల ॥యేసు॥
2. ఎన్నిక సేయక-యే పాపి నైనను-మన్నించి బ్రోచెడు-మా దేవు౦డైన ॥యేసు॥
3. పశ్చాత్తాపము నొందు-పాపుల నెల్లను-నిశ్చయముగ౦బ్రోవ-నిపుణు౦డై యున్న ॥యేసు॥
4. దిక్కు లేకున్నట్టి-దీన జనాత్ముల౦-జక్క౦గ౦బ్రోచెడు-సదయు౦డై యున్న ॥యేసు॥

-మిక్కిలి సమూయేలు

## 421 యేసు శరణుజొచ్చుట

రా-కేదారగౌళ తా-త్రిపుట

శరణు౦ చొచ్చితి యేసునాథు౦డ-శక్తిహీనత౦ గల్గెనా= దరణ మిమ్మల నెవ్వ౦బొందితి-దవ్వు సేయక కావవే ॥శరణు॥

1. కరుణ౦ జూడుము కన్న తండ్రివి-కల్మషం మెడ౦బాపవే=మరణ మొందక మున్ను నన్నిల-మార్పు నొంద౦గ౦ జేయవే ॥శరణు॥

2. మొరను జెచ్చెర నాలకించుచు-మోము నాదెసఁ జూపవే=
యురు పదంబుల సేవఁ జేసెద-నుద్ధరించుము కూర్మితో ॥శరణు॥

3. తామస క్రియ లందు వాంఛలు- తాక కుండగఁ జేయవే=క్షేమ మైన సువార్త
బోధల సిద్ధపడి విననీయవే ॥శరణు॥

4. శ్రమలు చాల కల్గి యున్నను-సైఁప నేర్పుము సత్కృపన్=గమిలి
పోయెడి మాయ లోకపు-గాంతి నీరస మంచు నీ ॥శరణు॥

-మిక్కిల సమూయేలు

## 422 మంచి కాపరి

రా-కమాసు (చాయ: కొనియాడఁదరమె) తా-ఆది

యెహోవా నా కాపరి-యిఁకఁ గొదు వేమి ॥యెహోవా॥

1. పచ్చిక చోట్లలోఁ-బండఁజేయును నన్ను=స్వచ్ఛజలముల కడకుఁ-
జక్కఁగా నడిపించు ॥యెహోవా॥

2. ఆయన దయతో నా-యాయాసములఁదీర్చి=న్యాయ మార్గము లందు-
ననుఁ బట్టి నిడిపించు ॥యెహోవా॥

3. గాఢాంధకార మా-ర్గమున నేఁదిరిగినను= గాఢంపు గృపతోడఁ
గరుణించు నన్నెపుడు ॥యెహోవా॥

4. నీవు తోడైయుండ-నిర్భయం బగు నాకుఁ=కావ వచ్చును దుడ్డు-
కఱ్ఱయును దండంబు ॥యెహోవా॥

5. నా శత్రువుల నడుమ- నాకు భోజన మొసఁగి=యాశ తీరంగఁ ద-లంటె
నూనెను బోసి ॥యెహోవా॥

6. నా గిన్నె నిండెను-నా బ్రతుకుదినములలో =బాగుగా నీదు కృ-పా
దయలు వెంటాడు ॥యెహోవా॥

7. పరమానందము తోడఁ-బ్రభు సన్నిధానమునఁ=పరిశుద్ధాలయ మందే
నిరతంబు నివసింతు ॥యెహోవా॥

-మల్లెల సొలొమోను జార్జి

## 423 యేసు సర్వశక్తుడు

రా–జంఝూటి (చాయ: యేసునాధ కథా మధురస) తా–చాపు

సర్వశక్తుండ నిర్మలాత్ముండ–సర్వజన సంరక్షకా–మా=సర్వపాపముం
బరిహరింప నీ–సర్వమహిమను విడితివా ॥సర్వశక్తుండ॥

1. నిత్యనాశనమగ్ను లగు మా–నిత్యశాపముం బాపి మరి–నీ=నిత్య జీవము
మాకు నీయను–మృత్యు బాధలు పడితివా ॥సర్వశక్తుండ॥

2. పాపమరణపు బంధకములనుం–దెంపి మము విడిపించుటకు–
మా=పాపమును భరించి మాకై–యాపదల పాల్పడితివా ॥సర్వశక్తుండ॥

3. మెట్టుకీ బలుదుష్టులను చే–పట్టి జీవము నిచ్చితివి–కా=బట్టి యింక
నీకట్టడలలో– దిట్టముగ బలపరుచుమీ ॥సర్వశక్తుండ॥

4. సత్యవిధులలో నడువనే న–శక్తుడనో రక్షకా–నీ=భృత్యునికి శక్తి నిత్య
మిడి నడి–పింపు నీ ఘనసేవలో ॥సర్వశక్తుండ॥

5. నీదునామము మహిమ పరుచను–నాదు జీవిత కాలమున–బహు=
సాధునిగ ననుంజేసి సాయము–నాధుండా నా కీయుమా ॥సర్వశక్తుండ॥

6. ప్రస్తుతము పరదేశినై–ప్రచురంబుం జేతు నీ స్తోత్రముల్–పర=వస్తు ఘన
రాజ్యంబు కొరకై –వాస్తవముగ నిరీక్షింతున్ ॥సర్వశక్తుండ॥

7. ముక్తి నుంచి నీవు రాగా శక్తితోం ప్రభుయేసువా–యా=సక్తితో నిన్నుం
గూడుకొని బహుయుక్తస్తోత్రముల్ జేతుము ॥సర్వశక్తుండ॥

–చదలవాడ జోనా

## 424 యేసు మన యాశ్రయము

రా–సావేరి తా–కురుజంపె

శరణు శరణు యేసు దేవా–నన్నుం గరుణింపవే నిత్య జీవా=పరమ
దేవుని తనూ భవుండవై ధరణిలో–నర రూపమైతివి–నరులను రక్షింప॥శరణు॥

1. దైవోగ్రమునకుం బాత్రుండను–విమల–భావమునకే నసహ్యుండను
=గావరించిన పాప–కర్ముండన్ కఠినుండన్– జావవలసిన యట్టి–స్వామి
ద్రోహుండ నయ్య ॥శరణు॥

2. మద మత్సరమ్ములు మెండై–నాదు–మది నాక్రమించెను నిండై= సదయుఁడ నీ దివ్య–సర్వాజ్ఞలన్ మీరి– విదితముగఁ బాపముల్–వేడ్కను జేసితి ॥శరణు॥

3. మోసంబులోఁ జిక్కి చాల–నేను–దోసంబు చేసితి నిల=యేసునాధుని సిలువ– నేమాత్రమైన నే–నాసతోఁ జడని–యన్యాయపరుఁడను॥శరణు॥

4. నెమ్మ దించుక యైన మదిలో–లేక–గ్రమ్ముకొని యఘము నా యెదలోఁ= ద్రిమ్మరినై భువిన్–దిరిగి వేసారఁగ–సమ్మతము దొరక దో –సర్వేశ నీకంటె ॥శరణు॥

5. నా తండ్రియో యేసునాధా–నిన్ను–ఘాతఁజేసిన దేను గాదా=నీతిమాలిన పాప నీచుఁడన్ దుష్టుం డన్– నా తప్పు క్షమియించి–నన్నేలి రక్షించు॥శరణు॥

6. కడుదయా శాంతస్వభావా–నన్ను –దడవుజేయక యేలుకోవా= యొడబడి కుజనులకై–యోర్చి యలసటను–బడి జీవమిడిన నా–ప్రాణ రక్షక కావు ॥శరణు॥

–మిక్కిలి సమూయేలు

## 425 *Master, speak, Thy servant heareth*

1. నాధా! సముయేలు రీతి
నీ యామోద శబ్దము
సేవకుఁడ నైన నన్ను
నిప్పు డాలకింపనీ
నాతో నీవే మందువో
నే నాలించువాఁడను

2. నీ మా గ్రహించునట్లు
దానిఁ దేట పర్చుము
నిన్ను వెంబడించు నట్లు
నిబ్బరింపఁజేయుము
నేను నీదు గొఱ్ఱెను
'బండ నీడలో మేపు'

3. నేను స్వల్ప శిష్యుఁడను
నన్ నిరాకరింపకు
నిన్నాలింప నెంత యాశ
నీ వెఱంగి యుందువు
ఆత్మ యక్కరల్ తీర్చు
ధన్యుఁడన్ నే నౌదును

4. నాధా, నీ శబ్ద మాలింప
నన్ను సిద్ధపర్చుము
నీదు మాట లక్ష్యపెట్టి
నిత్య సేవఁ జేయనీ
నాతో నీవే మందువో
నే నాలించువాఁడనే

–ఫ్రాన్సెస్ రిడ్లీ హవర్గల్. అను: ఎచ్. హెన్రీ దేవిస్.

4. భవదీయ కృపను–బాగుగc జాటి–భువి నీ చిత్తమును =అవిధి నెంచక
తీర్చి–యమిత బలముతోడ– నపగతి నీతి కి–రీటంబు నేc జేర
॥రమ్ము॥

5. నేను నీ కొరకే–నిత్యము బ్రతికి –నిన్ను గణుతించి=మానుగ 'భళా'
యనుమంచి వాక్యము విని–దీన ప్రభుని సమా–ధానములో నేc జేర
॥రమ్ము ॥

–యేసుదాసు జీవరత్నము

## 438 పవిత్ర హృదయము కొరకు ప్రార్థన

రా–శంకరాభరణబు (చాయ: మన మొదటి తలిదంద్రుల) తా–త్రిపుట

విమల హృదయ మిమ్ము–విదితంబు నినుc గొల్వ–యేసునాధా=నీదు–
విమల రక్తము చేత–విశదమౌ యెద నిమ్ము–విశ్వనాధా ॥విమల॥

1. అణcకువ క్షమశాంత–మధికముగ నాకిమ్ము–ఆత్మనాధా=నీకుc
బ్రణుతమౌ నా యెద–ప్రభుని పీఠము జేయు–మాత్మనాధా॥విమల॥

2. నీ చిత్తమే యంచు–నీపాదములc బట్టి–నిల్చియుందు=నిండు–నికరమౌ
ప్రకటమౌ–సుకరహృదయ మిమ్ము–యేసునాధా ॥విమల॥

3. భయభక్తుల లలరెడు–భావంబు నాకిమ్ము జీవనాధా=నన్ను–లయ
జీవముల యందు–జయశాలినిగc జేయు –మేసునాధా ॥విమల॥

4. పరిశుద్ధ హృదయంబు–పరమేశ నాకిమ్ము–ధరణిమీcద=నన్ని–
తరుణములను నాకా–దరణ మీవే యంచుc–దలcప నాధా॥విమల॥

5. నీ రూపము నిమ్ముc–నిను –బోలి నేనుండ–నిత్యనాధా= నీదు–సారూప్య
మెదమీద–సంపూర్తిగా వ్రాయు–సత్యనాధా ॥విమల॥

6. ప్రేమ పూరిత హృదయ–మేమరక నాకిమ్ము–ప్రేమనాధా=యెంతో
ప్రేమమౌ సుసమమౌ–నేమమౌ బ్రతుకిమ్ము క్షేమనాధా ॥విమల॥

–ఆల్ఫ్రెడ్ త్యాగరాజు ఫామర్

# 439 పరిశుద్ధత కొరకు ప్రార్థన

రా−నాథానామక్రియ (చాయ: యెహోవా భజన చేయండి) తా−ఆట

సంపూర్ణ పరిశుద్ధి నిమ్ము−సత్య−సంపూజ్య సర్వజ్ఞ పరిశుద్ధ దేవా
॥సంపూర్ణ॥

1. నిర్మల మనసు రంజిల్ల−నిత్య−పరమానందంబు నాయాత్మలో నెరవు=
ధరణి శ్రమల నోర్పు నిమ్ము−పాప−పరితాప మనుదినంబ భివృద్ధి పరచి
॥సంపూర్ణ॥

2. విశ్వాస సమృద్ధి నిమ్ము−నాదు−ఈశుండ శ్రీయేసు ప్రేమనెంచి సం=
తోషంబుగ సేవించుటకు−నీదు−నాశీస్సు దయచేయు దాస పోషకుఁడా
॥సంపూర్ణ॥

3. నాలోఁ గృతజ్ఞత నింపుఁ నన్నుఁ−బాలించు ప్రభునికై−బ్రతుకంగ నిమ్ము=
చాల తనదు మహిమఁ బోగడి−సర్వ−కాలంబు దన వాక్కుఁగని
పెట్టునట్లు ॥సంపూర్ణ॥

4. నా పాపములె యేసు నాథున్−ఘోర−తాప నిర్యాణంబు లందింపఁ
జేసెన్=నా పాపములకు దుఃఖింతున్−దేవ−కాపాడుమీ నన్నుఁబాపంబు
నుండి ॥సంపూర్ణ॥

5. పెక్కంత శుద్ధిని మొంది−నేను−ఇక్కట్ల నోడింప శక్తి నందిమ్ము=
చిక్కులఁబడి యుండు నపుడు−నీతి−లో మం దాసక్తి మిక్కుట పరచి
॥సంపూర్ణ॥

6. నీ రాజ్య ప్రవేశ మంది−తండ్రి−యా రాజ్య శుశ్రూష నిల నేర్చునట్లు=
పరిశుద్ధాత్మ సహాయ మిమ్ము−యేసు−ధరణి నీవలె నేను వర్తించునట్లు
॥సంపూర్ణ॥

−ఎస్ బి. సైమన్

1. పొరుగువాని ప్రేమింతము మనము–కొఱతలన్ని యిక దీరును మనకు
–తరుగుపడ్డ దా గుణ మది మనలో= త్వరితగతిని సవరించు కొంద మిక
॥కరుణా॥

2. కుంటి గ్రుడ్డి కుష్ఠ రోగులెందరో–కంఠమెత్తి ఘోషించుచు నుండ–
ఇంటగుడిచి సుఖియించుట న్యాయమ=వంటబట్ట దది స్వార్థ పరత్వము
॥కరుణా॥

3. పండు వంటి కాపురంబు మనది–దండ్రి ప్రభుడు దయచేసెను మన కది–
బండు లోడలౌ ఓడలు బండ్లౌ=ముండ్ల కిరీటము ముందు బెట్టుకొని ॥కరుణా॥

4. మనుజులందు గలవు రెండు తెగలు–వినుము పుచ్చు కొనెడు వారి
దొక తెగ– మనసు దీర నిచ్చువారిదొక తెగ=గనుమ మనస నీ వెందుగలవో
యిక ॥కరుణా॥

5. కరుణ రసము మాకు ప్రభువా–కలుగును కృప నిమ్మా యెపుడు–అరమర
లేకను అన్ని సమయముల=నందర ప్రేమను జూడగ నడుపుమ ॥కరుణా॥

–జొన్నకూటి దానియేలు

## 467 *Sowing in the morning*

1. రేపు మాపు గూడ రమ్యమైన గింజల్
ప్రతితోను జల్లి వేచి యుందము
కాపుతోడ నుండి దాపు నుండు పంట
ఏపు మీరc పంటc కోసి కొందము
॥పంట పండగన్ కోసికొందము
కంట నీరు పోవc కోసికొందము॥

2. సందియంబు లేల స్వామి సేవ
యందు
వందనంబు తోడ విత్తుచుంద ము
కొందలంబు లేక కష్టవృత్తిచేసి
యందరము చేరి
యానందింతయు

3. ప్రేమ విత్తనంబుల్ క్షేమా
ంకురంబుల్
ప్రీతిన్ కాల మెల్ల ప్రాంత
మంతటన్
సేమ మొప్ప నాటి
నాయకుండు రాcగన్
నిండు పంటc గోసి గూర్చు
కొందము

–కె.షా. అను : ఆల్ఫ్రెడ్ త్యాగరాజు పామర్.

# క్రైస్తవ జీవిత యాత్ర

## 472 ధన్యతలు

రా–భైరవి తా–ఆది

వారు భాగ్యవంతులౌదురు–భూలోకమందు–వారు భాగ్యవంతు
లౌదురు= చారు శుభవార్తా రవంబు–గోరి యాకర్ణించి భక్తి–మీరఁ
దెలిసికొనిన యట్టి –ధీరు లెవ్వ రెవ్వరో ॥వారు॥

1. వారు నడుచు మార్గమందున–సుక్షేమ రాజి–వారి ననుసరించు
నెందును=తేరి చూడ రాని దే–దీప్యమాన దివ్యసత్య–భూరి తేజ
మా జనములఁ=–బొలుపు మీరఁ జుట్టుకొనును ॥వారు॥

2. విమోచకుని నామమందున–దజ్జనంబుల–విశ్రుతానందంబు
ప్రాణముల=అమందముగ హెచ్చరించు–నతని నీతి రీతిఁ దజ్జ–నముల
కోర్కె వృద్ధి బొం=దంగఁజేయు సతతంబు ॥వారు॥

3. నరులపై బిశాచమును–నిందా స్థాప–నంబు జేయంగ లేదు=పరుగు
ప్రకాశమును=బాపునైన సర్వే–శ్వరుఁడు బలము రక్షయు న=వారితముగ
మనకు నిచ్చు ॥వారు॥

4. వరగుణ ప్రశస్తులారా–క్రైస్తవులారా–వన్నె మీర మీ రాజు= సురుచిరముగ
శాశ్వతముగఁ–పరిపాలించు మీ దేవుండు–నిరతముగను జీవించు
–నీతి భరిత చిత్తుఁడగుచు ॥వారు॥

– విలియం డాసన్

## 473 సుబోధ

రా–మోహన తా–ఆది

వద్దు మనస–బుద్ధి కురుచ= పెద్దలకుఁబెద్ద పరి–శుద్ధుఁడగు క్రీస్తు
తా–దిద్దు నినుఁ బ్రేమ సరి–హద్దులను మీరఁబో ॥వద్దు॥

1. చెడ్డ తలఁపు –లడ్డి నిలుపు–మెడ్డెలకు నెడ్డెయగు–గడ్డు సాతానునకు–
మెడ్డుకొని దొడ్డ ప్రభు–బిడ్డవలె నడువు మిఁక ॥వద్దు॥

6. ఎన్ని నాళ్ళు మన-మిలలో బ్రతికిన=మన్నై పోవునుగా-దేహము
॥పరదేశుల॥

7. వచ్చితి మిచటికి-వట్టి హస్తములఁ=దెచ్చిన దేదియులే-దు గదా
॥బరదేశుల॥

8. ఎట్లు వచ్చితిమి- యీలోకమునకు= అట్లు వెళ్లవలయున్-మింటికిఁ
॥బరదేశుల॥

9. యేసు నందు వి-శ్వాసం బుంచిన = వాసిగ నినుఁ జేర్చున్-బర
మున ॥బరదేశుల॥

10. యేసే మార్గము-యేసే సత్యము=యేసే జీవముగా- నిజముగఁ
॥బరదేశుల॥

-గొల్లపల్లి నతానియేలు

## 484 లోక విసర్జనము

రా-బిలహరి (చాయ: ఎందుకు మరచితివి) తా-త్రిపుట

పోపోవే యో లోకమా-చాలిఁకఁజాలు- నీ పొందు మే మొల్లము=
పాపేచ్ఛలున్నంత-సేపు నోపఁగ రాని-వేపాట్లు బెట్టితి- వీ పట్ల నను వీడి
॥పోపోవే॥

1. సకలేంద్రియ వ్యాప్తులు-నీసేవ బా-యక చేయు దివసంబులు=
ఇఁకఁ దీరి పోయె భ్రా-మికము జూపకు మిపుడు-ప్రకటమ్ముగఁగ్రీస్తు=
పదభక్తి మాకబ్బెఁ ॥బోపోవే॥

2. నీరాజు బహుమానము-గంటిమి ఘోర-నర కాంబుధి తీరము=
దారిదొలఁగి నిన్నుఁ జేరి- దుఃఖముల వే-సారి తిప్పుడు క్రీస్తు-సదయుఁ
డై ననుఁబిల్చెఁ ॥బోపోవే॥

3. ఎఱ జూపి బలు మీనము-బట్టెడు వాని-కరణి వస్తుల రూపము=బొరి
జూపి లోభము-బుట్టించి ననుఁ బట్టి-పరిమార్చితివి యింక -మరి
యే మున్నది చాలుఁ ॥బోపోవే॥

## 492 పరలోక నిరీక్షణ

రా–కమాసు (చాయ: చూచు చున్నాము నీవైపు) తా–త్రిపుట

వేచియుంటిమి నీ తట్టు–యేసువ మేము–వేచి యుంటిమీ నీ తట్టు=
భాసురంబుగ మహిమన్–భాసిల్లు రాకకై–నాశతో కరములు–చాచుచు
నీ వైపు ॥వేచి॥

1. కూడుచుంటిమి యిచ్చట–వేడుక గల–కూటంబులలో కూర్మితో–
గోడు లేని పరమ–కూటంబులలో భక్త కోటులతో గూడి–పాడుచు నిన్–
స్తుతియింప ॥వేచి॥

2. నమ్మియుంటిమి నీ యొక్క–నమ్మకమైన–నెయ్యంపు వాగ్దానములన్=
ఇమ్ముగ దివికేగి–నెమ్మి నెలవులు గట్టి–మమ్మట దోడ్కొని పోవన్–నమ్మ
బల్కిన మీకై ॥వేచి॥

3. వెఱచుచుంటిమి యిచ్చట–తరుచుగ గల్గె–కరుకైన స్థితిగతులలోన్=
కరువు వేదన భీతి–మరణ దుఃఖము లేని–పరమపురమున జేరి–మురియు
టెప్పుడో యంచు ॥వేచి॥

4. నిత్యంబు విలసిల్లెడి– నిశ్చలమైన–శృంగారస్వర్గంబున=ముత్యాల
ద్వారమున–నిశ్చింత పోవుచు–బంగారువీధుల–సంచరించుట యెపుడో వేచి
॥వేచి॥

5. రంగగు క్షయధనముల–సంగడిజేరి–భంగంబు పడుచుంటిమి=
దొంగలు దోయని–చిమ్మకొట్టని–తుప్పయిన పట్టని–యక్షయ ధనమునై ॥వేచి॥

–బూలా జాన్.

# మరణము–పునరుత్థానము

## 493 క్రైస్తవుని మరణము

రా–అఠాణ తా–అట

జీవము పోవగన్– దేవుని సన్నిధి–జీవుడు చేరున్ ॥జీవము పోవగన్॥

1. పుష్పము రాలగన్–బాష్పము లేలన్=బుష్పము వాడిన–బుష్కల
ఫలమగున్ ॥జీవము పోవగన్॥

5. వెలకంద రాని- శ్చలమైన ఘన జీవ విలసత్కిరీటము-ల్గల
వప్పురమునc= బిలిచి నప్పుడె విభుని- పెండ్లి విందున కేగు-
కుల బంధువులకు ని=చ్ఛల నిచ్చు దేవుండు ॥పరిశుద్ధి॥

- పురుషోత్తము చౌధరి.

## 505 మోక్ష నివాసము

రా-అసావేరి (చాయ: ఇప్పటి నరులారా) తా-త్రిపుట

పరిశుద్ధం పరిశుద్ధం- పరిశుద్ధం బయిన యా=పరమ కానానున-కరుగున
దెపుడో ॥పరిశుద్ధం॥

1. పరిశుద్ధమయిన యా-యెరుషలేము పురము-వర పద్మరాగంపు-స్థిర
పునాదులతోడ= పరిఢవిల్లు సువర్ణ ప్రహరియు గోడలు-నురురత్న-
ద్వారంబు-లరిదిగ గల వహహ ॥పరిశుద్ధం॥
2. ఆ నీతి పురమున-నాకాశమున వెల్గు- భానుండి శశి కానc-బడcబోవు
దేదీప్య=మానంబై విలసిల్లు-మానిత గొఱ్ఱియ-దానికి జ్యోతియై
తనరుచుండు నహహ ॥పరిశుద్ధం॥
3. శృంగారమైనట్టి-బంగారు వీధులలో-చెంగు చెంగున దాcటు-శ్రేష్ఠ
సమయంబున=మంగళ ప్రదమైన-మహిమ రాజ్యమునందు-రంగైన
ప్రభుయేసు-రాజున్ దర్శింతును ॥పరిశుద్ధం॥
4. తళతళ మెఱసెడు-ధవలంపు టంగీలు-కళ లీనుచుండంగ-గాల్లార
ధరియించి=భళిర భళిర యంచు-భక్తాళితో నెపుడు-నెళవుగ నుందుము-
నిజ రక్షకుని చెంత ॥పరిశుద్ధం॥
5. భూరి వీణెలు చేతc-బొల్పుగ ధరియించి-సారెకు మీటుచు-
సంగీతములు బాడి=శ్రీరాజా నీకు జో-హారంచు ప్రభుయేసు-పేరc
గీర్తింతురు-ప్రియ భక్తులందరు ॥పరిశుద్ధం॥
6. కరములు జోడించి-శిరముల్ క్రిందికి వంచి-వర పీఠమును జుట్టి-తిరుగు
దూతలc గూడి=పరిశుద్ధ పరిశుద్ధ-పరిశుద్ధమని నేను పరమ సంగీతంబు-
బాడుచుండెద నాహా ॥పరిశుద్ధం॥

-తూలూరి కోర్నేలియస్

8. తండ్రి కుమార శుద్ధాత్మునకు -మహిమ-మెండై యుగయుగములం
దుండు గా కామెన్ ॥ప్రభు॥

-భేతాళ జాన్

## 561 వివాహము

రా-సురభి (చాయ: కూడికొని యున్నాము) తా-త్రిపుట

కోరుకొని యున్నాము-యేసు ప్రభూ-కోరుకొని యున్నాము=సార
కల్యాణ గుణమణి-సన్నిధి నీ సన్నిధిని ॥కోరుకొని॥

1. చారువివాహో-త్సవము ఘనముగఁ జేయఁగోరి దర్శన మి-చ్చితివి
గనుకఁ=గూరిమితో నిది-గో యీ పెండ్లికి మాకుఁ-గారపు చుట్టము-గా
నిన్ను యేసూ ॥కోరుకొని॥

2. కరములు జోడించి-పరస్పర ప్రమాణ-భరము మోసిన యీ దం
పతుల మీఁద=వర కరుణైక్యతకు భ-వదను గ్రహ కిరీట-ము రచించి
తద్బంధ-మును నీవే దీవింపఁ ॥కోరుకొని॥

3. చనువొప్ప వారు క్రై-స్తవ జాగరూకత-లను దమ తమ వంతు-
లనుభవించి=మొనసి సంసార భర-మును జులకన పర్చు-కొను తదాత్మల
మే-ళన నీవు దయచేయఁ ॥కోరుకొని॥

4. ఘన విశ్వాస ప్రార్థన కోరికల యందుఁ -దనర నౌకరి కొకరు-దయఁ
జూపుచు=నొనర కుటుంబపు-నురువు నొందింపంగ మనసారఁ దత్సంత-
తిని గాన దయచేఁ ॥కోరుకొని॥

-విలియం డాసన్

## 562 మంగళము

రా-ఆనందభైరవి (చాయ: మంగళము క్రీస్తునకు) తా-కురుఝంపె

కానాపురంబులోఁ-గడు వింతగా నీరు-జానుగా ద్రాక్షార-సమును
జేసి= పానముగఁ బెండ్లిలో-బాగుగా నిచ్చిన-దీన రక్షక బెండ్లి-దీవించుమీ
॥కానా॥

1. రావయ్య పెండ్లికి-రయముగా నో యేసు-ఈవు లియ్యఁగ వచ్చు-
హితుని బోలి=కావు మీ ద్వంద్వమును-ఘనమైన కృపచేత-భావ
మాలిన్యంబుఁ-బాపి యిపుడు ॥కానా॥

5. ఈ పట్టణమున వెలుగుటకు-ఈ ప్రజలందరి రక్షణ కు = ఈ గుడి
యీ సభ బలపడుచు-సాగుచు వృద్ధిని జెందుటకు ॥ఈ గుడి॥
6. బాప్తిస్మము నిర్ధారణలు-ప్రభు భోజన సంస్కారములు=బాగుగ
జరుగుచుండుటకు-భక్తిని పెంపొందించుటకు ॥ఈ గుడి॥
7. తండ్రి కుమార శుద్ధాత్మలకు- తావుగ నీ గుడియుండుటకు=త్రేకుని
దీవెన వర్షములు-దీనిపై నిరతము కురియుగాక ॥ఈ గుడి॥

-పి.ఎం.రఫాయేలు

## 586 మందిరార్పణము

రా-యదుకు కాంభోజి (చాయ:పైనమై యున్నాను) తా-ఆది

యెహోవా నీ మహిమ స్తవము-యేసుని సుందర మందిరము-ఇది
యెంతో నిత్యశుభకరము-సాహసమున క్రై-స్తవాళి తోడను-స్నేహ
మమర నీ -శిష్యులు నిపు డీ-గేహమునకు భ-క్తిని జేరిరి నీ-
బాహుబలముఁగ - న్వడ దీవించుము ॥యెహోవా॥

1. ఆకాశము నీ సింహాసన మగు-నవని నీ యుడగుల పీఠముగ-నమరు
దేవ నీకెవ్వరుసాటి-నీ కొరకొక మంది-దిర మొనరించుట- కీ
కుంభినిలో నేరికి శక్యము-ప్రాకటమైనను-నీ సద్భక్తా-నీకంబులె నీ-
నికేతనంబులు ॥యెహోవా॥
2. పరమండలములం దుండి నీ-కరుణఁ జల్లి యీ యాలయము-పైని
సుప్రకాశ మంపవె=తరతరముల క్రైస్తవ సముదయములు-విరివిగ
నీ మందిర భరితములై-చిరకాలము నీ-సేవయొనర్పను- వరముల
నిమ్మని నెరి బ్రార్థింతుము ॥యెహోవా॥
3. అందముగాను నిందులో ని-న్నారాధించు ప్రియభక్తుల-డెందములే
నీ మందిరములు గా=ముం దొనరించుచుఁ-బొందుగ నలు దెస-
లందునుండు నర-బృందంబులు దమ-సందియములు వీడి-సద్గతిఁ
బొందుట కిందురాను నీ-వింక నొనర్పుము ॥యెహోవా॥

3. దీవించు ప్రభుయేసువా-సువార్తికులన్-సావధానముగా భువిలో=
భావ మందున నీ పదంబుల-సేవ బాగుగc జేయుచున్ నీ-జీవజల
వాక్యంబులన్ ధర ధీరతనుc బ్రకటింపc జేయుము ॥ఘనదేవ॥

4. పరముండ ధర నీ సభలన్-నూతనముగ-స్థిరపర్చి బలపర్చుము=
సరసముగ నాశీర్వచనము-ల్విరివిగా నొసంగుచున్-తన సహోదర
ప్రియుల సమితిని-మరియుc జేర్చుము నీ సభలలో ॥ఘనదేవ॥

5. కరుణాళ యీ వత్సరము -క్రైస్తవ బడుల-ధరణి బ్రమcజేయుమా=
సరిగ నుపాధ్యాయు లందర-మరి మరీ దీవించు ప్రభువా-స్థిరముగా
పరమార్థములు బా-లురకు గరపుచు నుండcజేయుము ॥ఘనదేవ॥

6. భాసురంబుగ పరలోక-ప్రకాశుcడా-దాస బృందములన్ గావు=
వాసిగా నరలోకము ని-వాసులగు మీ దాసులందరి-దోష రాశిని ద్రోసి
నీ కృప-జూపుచును రక్షించు మనిశము ॥ఘనదేవ॥

-గొల్లపల్లి అంద్రెయ్య

## 603 క్రొత్త సంవత్సరము

రా-కాంభోజి తా-త్రిపుట

క్రొత్త యేడు మొదలు బెట్టెను-మన బ్రతుకు నందుc క్రొత్త యేడు
మొదలు బెట్టెను= క్రొత్త మనసు తోడ మీరు-క్రొత్త యేటc బ్రభుని సేవc
- దత్తర పడకుండ జేయు-టుత్తమోత్తమంబు జూడ ॥క్రొత్త॥

1. పొంది యున్న మేలు లన్నియుc-బొంకంబు మీఱ-డెందమందు స్మరణ
జేయుcడీ= యిందు మీరు మొదలు బెట్టు-పందె మందుc గెల్వ వలయు-
నందముగను రవినిc బోలి- నలయకుండ మెలయకుండc ॥క్రొత్త॥

2. మేలు సేయcదడ వొనర్పcగా-మీ రెఱుcగు నట్లు -కాలమంత నిరుడు
గడచెcగా=ప్రాలుమాలి యుండకుండ-జాల మేలు సేయవలయుc-జాల
జనముల కిమ్మాను-యేలు నామ ఘనత కొఱకుc ॥క్రొత్త॥

3. బలము లేని వార మయ్యును-బల-మొంద వచ్చుc-గలిమి మీఱ-గర్త
వాక్కున=నలయకుండ నడుగుచుండ-నలగకుండ మోద మొంది-బల
మొసంగు సర్వవిధుల-నెలమి మీ రొనర్చు చుండc ॥క్రొత్త॥

## 628 *Stars all Bright are Shining*

1. చుక్కలెల్ల మింట
వెల్గెనంద్రుం దివి,
ప్రేమతోడ భూమి
మోము రాజిలు
దేవు దుద్భవించె
మానవాళికై
ఆకసంబు భూమి
చెప్పుచున్నవి.

2. తొట్టియందు బండి
స్వప్రభావము
నెల్లమాటు సర్వ
నాధు జూడుడీ ||దేవు||

3. ఈ యెడారి దాట
జేసి యంతము
దాక దారి జూప
బుట్టె నీయన ||దేవు||

4. తత్కృపన్ స్మరించి
పాడుచుంటిమీ;
మేళ గాన మొప్ప
సంస్తుతింతుము

5 ఈ విచిత్ర జన్మ
కారణంబున
దేవుడున్ మహోత్వ
మొందు నన్నిట

6. భూమి నెల్ల వారి
గూడి నెమ్మది
యంచు జెప్పుచుండు
దివ్య శ్రీలను
||దేవుడుద్భవించె
మర్త్య కోసమై
క్రీస్తు వారలార!
లేచి పాడుడీ|| ఆమెన్.

## 629 *O du froehliche, o du selige*

1. సౌఖ్యానందము
లిచ్చు కందము
క్రిస్మస్ కాలము వచ్చెను
పాప లోకమందున
క్రీస్తు పుట్టినందున
క్రైస్తవ సంఘంబ!
సంతసింపుము

2. సౌఖ్యానందము
లిచ్చు కందము
క్రిస్మస్కాలము వచ్చెను
యుగయుగములకు
ముక్తి గల్గె మనకు
క్రైస్తవ సంఘంబ!
సంతసింపుము

3. సౌఖ్యానందము
లిచ్చు కందము
క్రిస్మస్ కాలము వచ్చెను
దూత సైన్య గోత్రము
సల్పు దేవ స్తోత్రము
క్రైస్తవ సంఘంబ!
సంతసింపుము, ఆమేన్.

## 633 *Jesus, Thy Blood and Reghteousness*

1. యేసూ! నీరక్త నీతులు
నా సొంపు, నాదు వస్త్రము
వీనిన్ధరించి, నుండు నీ
ధరం దిరంబు నుందురు
2. ధైర్యాన నిల్తు నీ నాడు;
నన్నెవరు నింద పర్తురు?
పాపంబునుండి ముక్తుడన్
నే నైతి వీనివల్లను
3. యుగాలు దాటి న్నదా
ఈ నిష్కళంక వస్త్రము
ఇట్లుండు;రంగు మారదు;
నీ నల్లయుంచు దెల్లగా
4. మృతుల్ నినున్ వినంగనీ,
పాపుల్ సంతోష మొందనీ,
యేసూ! నీ రక్త నీతులు
నీ వారి సొంపు వస్త్రము
5. పరాన నింటికోసము
నే ధూళి నుండి లేవగా
నటస్సహా నా సాకిదె,
"యేసు నా కోసమీల్గెను" ఆమేన్

## 634 *Chist is risen! Hallelujah!*

1. క్రీస్తు లేచె! హల్లెలూయ!
లేచె జయశీలుడు!
చూచి మళ్ళీ తన కాంతి
హృదుల్ కొల్పు నాయనన్
చింత వీడి సంతసాన
వంగి క్రీస్తు నెదుట
క్రీస్తు లేచె! హల్లెలూయ!
లేచె జయశీలుడు!
స్తోత్రమైన హల్లెలూయ!
క్రీస్తు మళ్ళీలేచెను ॥క్రీస్తు॥
2. క్రీస్తు లేచె! మండలంపు
చింత యంత తీరెను;
హర్షద్వార మొప్పు దీసి
మళ్ళీ జీవ మొందెను
చావు నరకాలు మ్రొక్క
స్తోత్రమైన హల్లెలూయ!
క్రీస్తు మళ్ళీ లేచెను
3. క్రీస్తు లేచె, నాటివంత
యంత యంత మొందెను;
నేడు గొప్ప హర్షమాయె
క్రీస్తు లేచినందున్
శుద్ధ భూ సమాధి తొలి
పంటను గల్గించెను
ఈల్గినన్ సజీవుడాయె
బోయి మళ్ళీకన్పడెన్ ॥క్రీస్తు॥
4. క్రీస్తు లేచె! నింక చావు!
నరకాల భయము
లేనేలేదు; క్రీస్తు నందు
నన్ని గెల్చినారము
మన భయాదు లన్నిపోయి

దూత లెల్ల గొల్వను
పొట్ల చుట్టు కాంతిగూడ
లేచె నిప్డు శూరుడు ॥క్రీస్తు॥

శంక దిగులుంబాసె
నేడు పునరుత్థానంపు
పండు గాచరింతము ॥క్రీస్తు॥

## 635 *All Glory be to God on High*

1. పై నున్న దైవ కృపకు
స్తవంబు గల్గుగాక
యే తట్టునుండి మనకు
నెన్నండు హాని రాక
దైవానుగ్రహమున్నది
భూలోక మంత నెమ్మది
విరోధము ముగించె

2. నిన్నే తండ్రి, మా దేవుడా
యారాధించుచున్నాము
నీ యేలుబడిలో సదా
సుఖంబుగా నున్నాము
నీ శక్తి కంత ముండదు,
నీ యిచ్ఛ నెరవేరును
మాకది చాల మేలు

3. యేసూ! దేవ పుత్రుండవై
నీ రక్తమిచ్చినావు
మా దైవ మధ్యవర్తివై
మమ్ము రక్షించినావు
ఓ గొర్రెపిల్ల!దేవుడా!
మా విన్నపము వినుమా
మా యందు గరుణింపు

4. దైవాత్మ ప్రియవరమా!
మా యాదరణ కర్త!
ఓ శుద్ధి పరచువాడ!
మాలో నీ శుభవార్త
సైతానునుండి కావుము
ఇబ్బంది యంత బాపుము
అది యెంతో క్షేమంబు, ఆమేన్.

## 636 *Where shall the soul find peace*

1. నా యాత్మకు నెమ్మది చో టెక్కడ!
దాని నేను చేరెద నత్యాశగా
ఈ లోకము క్షేమము నాకిచ్చునా?
పాపంబు రానేరని చోటులేదా?
లేదు, లేదు, ఇందు లేదే
నా యాత్మకు నెమ్మది పై వెలుగే

2. స్వదేశ మెంతయో మనోహరము
వీక్షించియు రోయుమి! లోకమును
ఔను, ఔను, ఔనద్దియే
నాయాత్మకు నెమ్మది స్వస్తతలము

3. శ్రీయేసు విశ్రాంతి నా
రక్షితము
మృత్యుబాష్ప బిందువు
లేముండవు
మనోహర వీణనాదంబులును
నాయాత్మకు నిచ్చు

పై నుండ,బంగారు యెరూష లేమా
నా యాత్మకు నెమ్మది నిచ్చెదవా?

నుల్లాసమును
సౌఖ్య, సౌఖ్య, ముందు నందు
నే వెళ్ళుదు యేసుని రొమ్ముకే॥

## 637 *Abide with us, our Saviour*

1. విరోధి మాయ మాకు
విపత్తు లేకుండ
నీ కృపతోను యేసు!
మా యొద్ద నుండుమ

2. ఇహ పరాలయందు!
సుఖంబు గలుగ
సువార్తతోను యేసూ!
యా యొద్ద నుండుమ.

3. విధంబు తప్పనట్లు
నీ సత్యమేలగా
నీ కాంతితోను యేసూ!
మా యొద్ద నుండుమ

4. నీ కృపా పాలనంబు
మా యందు వర్ధిల
నీ దీవెనతో యేసూ!
మా యొద్ద నుండుమ.

5. లోకంబు తోను మమ్ము
సైతా నీడ్వకుండ
నీ శక్తితోను యేసూ!
మా యొద్ద నుండుమ.

6. ధృఢత్వ మిచ్చి మాకు
మా బాధ మాన్పగ
నీ ప్రేమతోను యేసూ
మా యొద్ద నుండుమ.

ఆమేన్

## 638 తప్పిపోయిన కుమారుని ప్రార్ధన (లూక 15 అ)

పల్లవి:మార్గము జూపుము యింటికి– నా తండ్రి యింటికి
మాధుర్య ప్రేమ ప్రపంచము–చూపించు కంటికి

1. పాప మమతలచేత–పారిపోయిన నాకు–ప్రాప్తించె క్షామము ॥మార్గ॥
పశ్చాత్తాపము నొంది– తండ్రి క్షమ గోరుదు–పంపుము క్షేమము
ప్రభు నీదు సిలువ–ముఖము చెల్లనినాకు–పుట్టించె ధైర్యము ॥మార్గ॥

2. ధనమే సర్వం బనుచు–సుఖమే స్వర్గంబనుచు–తండ్రిని వీడితి
ధరణి భోగము లెల్ల–బ్రతుకు ధ్వంసముచేయ–దేవా నిన్ చేరితి
దేహీ యని నీవైపు–చేతులెత్తిన నాకు–దారిని జూపుము ॥మార్గ॥

4. కడబూర మ్రోగేటివేళ– మేఘాలు నిను మోయువేళ=
పరలోక వరుడా ఓ గొర్రెపిల్లా నీ యెద్దకు నన్నెత్తుము
యేసుప్రభో ॥నీ రాక॥

5. విశ్వాస సంఘంబులోన– నీ జీవ గ్రంథంబులోన
నే చేర్చబడగా–ముద్రించబడగా–రక్తముతో ముద్రించుము యేసుప్రభో
॥నీ రాక॥

6. విశ్వాస కవచంబు దాల్చి–వాక్యంబను ఖడ్గంబు బూని–
సైతానుతోడ పోరాడుచుండ–బలమిమ్ము జయమిమ్ము యేసు ప్రభు
॥నీ రాక॥

7. నీ తీర్పు దినమందు రాజా! నీతిమంతుల సంఘమందు
నేనుండగలుగ కొనియాడగలుగ– నీతివస్త్రము నిమ్ము
యేసుప్రభో ॥నీ రాక॥

8. నేనన్ని సమయంబులందు–నేనన్ని కాలంబులందు=
నీతోడగలసి, జీవించగలుగ– అనుభవము కలిగించుము
యేసు ప్రభో ॥నీ రాక॥

## 659

ప॥ నీవు చేసిన ఉపకారములకు– నేనేమి చెల్లింతును
ఏడాది కోడెలనా! వేలాది పొట్టేళ్ళనా?

1. వేలాది నదులంత విస్తారతైలము– నీకిచ్చిన చాలునా
గర్భఫలమైన నాజ్యేష్ఠపుత్రుని– నీకిచ్చిన చాలునా ॥ఏడాది॥

2. ఈ గొప్ప రక్షణ నాకిచ్చినందున–నేనేమి చెల్లించును?
కపట వర్తన లేకున్న హృదయాన్ని –అర్పించుటే చాలునా ॥ఏడాది॥

3. మరణ పాత్రుడనై యున్న నాకై–మరణించితివ సిలువలో
కరుణచూపి నీ ప్రేమ మార్గాన– నడిపించుమో యేసయ్యా ॥ఏడాది॥

4. విరిగి నలిగిన బలియాగముగను– నా హృదయ మర్పింతును
రక్షణ పాత్రను చేబూని నిత్యము– నిను వెంబడించెదను ॥ఏడాది॥

4. ముళ్ళకిరీటము బెట్టి–ఉమ్మివేసి రెల్లుతో తలపై కొట్టి
యూదుల రాజా వందనముల్–అనిన సైనికులలో నీ వున్నవా॥నాయేసుని॥
5. సిలువపైని ప్రభుని శ్రమలు–ఊచి వల వల కన్నీరు గార్చు
నిలుచున్న యా స్త్రీలలోన–మిగుల కుములుచు నీ వున్నావా॥నాయేసుని॥

## 670

పిలుచుచున్నాడు–నిన్ను ప్రభు యేసు
వాంఛతో తన కరము చాపి–పిలచు చున్నాడు
1. ఎటువంటి శ్రమలందును–ఆదరణ నీకిచ్చునని ॥పిలచు॥
గ్రహించి నీవు యేసుని చేరినా
హద్దులేని యింపు నొందెదవు ॥పిలచు॥
2. కన్నీరంతా తుడుచును–కనుపాప వలె కాపాడును
కారు మేఘమువలె కష్టములు వచ్చినను
కనికరించి నిన్ను కాపాడును ॥పిలచు॥
3. సొమ్మ సిల్లు వేళల––బలమును నీకిచ్చును
ఆయన నీ వెలుగు రక్షణ అయినందున
ఆలసింపక నీవు త్వరపడి రమ్ము ॥పిలచు॥
4. సకల వ్యాధులను–స్వస్థ పరచుటకు
శక్తిమంతుడగు ప్రభు యేసు ప్రేమతో
అందరికి తన కృపల నిచ్చున్ ॥పిలచు॥

## 671

1. జీవమై యున్న యేసు–జగతికి వెలుగు యేసు (2)
జనాళికి రక్షణ యేసు–జయ జీవిత రహస్యం యేసు (2)
మార్గం–సత్యం–జీవం –మహనీయ దైవం యేసే
మహనీయ దైవం యేసే
2. వెలుగై యున్న యేసు–వెలిగించు నన్నిల యేసు (2)
వెలలేని ప్రేమతో యేసు–వెలిగించొక జ్యోతిగ యేసు (2) ॥మార్గం॥

3. ఆపదలు నన్ను -వెన్నంటి యున్న నా కాపరి- నీవై నను- ఆదుకొంటివి
లోకమంతయు- నన్ను విడచినా
నీ నుండి వేరు చేయవూ- ప్రభువా నీ నుండి వేరు చేయవు ॥ఎన్ని తల॥

## 674

ప: పదివేలలో అతి కాంక్షనీయుడు-ఎంతో వికారుడాయెనే ॥పది॥

1. నా నిమిత్తమె శాపగ్రస్తుడై-ఘోర సిలువను మోసి వహించెన్
ఈగొప్ప ప్రేమన్ నేను మరువన్- జీవిత కాలములో ॥పది॥

2. గాయములను శిక్ష నిందను-నా శాంతి నిమిత్తమే గదా
నీ శరీరములో పొందితివి-నా ప్రియ యేసు రావే ॥పది॥

3. అన్యాయమైన తీర్పును పొంది- వ్రేలాడెను మోటు దొంగలమధ్య
సింహాసనమున నీతో నేనుందు- సదా పాలించుటకై ॥పది॥

4. మరణము ద్వారా కృప నొసంగి-అక్షయ జీవితమునిచ్చితివి
మహిమ నుండి అధిక మహిమ పొంది-మార్పు నొందుట కేగా ॥పది॥

5. నీ రూపం చూచి సిలువను మోసి-నీతో నడచి నీ సేవను చేసి
నా ప్రాణము నీకేగా అర్పించితిన్-కడవరకు కాపాడుము ॥పది॥

## 675

నీ భారము యెహోవ మీద మోపుమో సోదరా
నీ భారము యెహోవ మీద మోపుమో సోదరీ
ఆయనే నిన్ను ఆదుకొనును-ఆయనే నీదు వాంఛ తీర్చును ॥నీ భారము॥

1. ఆపత్కాలములో స్నేహితుండు, వ్యాధి బాధలలో పరమ వైద్యుడు
జడియక బెదరక ప్రభుని సేవించుమా ॥నీ భారము॥

2. పర్వతములు తొలగిపోయినా మెట్టలన్నియు తత్తరిల్లినా
తన కృప నిరంతరము నీతోనే యుండును ॥నీ భారము॥

3. సింహపు పిల్లలు-ఆకలి చెందిన, తను నమ్మువారికి లేమి కలుగదు
తల్లియు-తండ్రియు సర్వం శ్రీ యేసుడే ॥నీ భారము॥

4. నింగి నేలయు-గతించిపోయిన ప్రభు మాటలెన్నడూ మారిపోవని
మార్గము-సత్యము జీవము ఆయనే ॥నీ భారము॥

## 676

పల్లవి:నా నోటన్ క్రొత్తపాట- నాయేసు ఇచ్చెను
ఆనందించెదను- ఆయననే పాడెదన్
జీవితకాలమంత- హల్లెలూయా

1. పాపపు బురదనుండి -లేవనెత్తెను
జీవమార్గమున నన్ను నిలువబెట్టెను ॥ఆనం॥
2. తల్లిదండ్రి బంధుమిత్ర-జీవమాయనే
నిందను భరించి ఆయన- మహిమన్ చాటెదన్ ॥ఆనం॥
3. వ్యాధి బాధలందు నన్ను -ఆదుకొనెను
కష్టనష్టముల్ తొలగించి- శుద్ధీకరించెను ॥ఆనం॥
4. ఇహలోక శ్రమలు- నన్నేమిచేయును
పరలోక జీవితమునే= వాంఛించెదను ॥ఆనం॥

## 677

యేసుని చేరగ వేగ- పరుగిడిరా మానవుడా
పాపుల రక్షకుడేసు- రమ్మని తానే పిలిచె నిను

1. పాపములెన్నో చేసి- శాపము నొందిన వారి (2)
ఆశ్రయుడై తా నిలచి-బలి యాయెను ఆరాజు (2)
2. నిత్య జీవముకోరి-నీ వరుదెంచిన చాలు (2)
నీతి కిరీటము నీకు-నిజముగ దొరకును నేడు(2)

## 678

స్నేహితుడు-ప్రాణప్రియుడు-ఇతడే నా ప్రియ స్నేహితుడు
నా సమీప బంధువుడు దీన పాపి బాంధవుడు
వినుమా క్రైస్తవమా- వినుమా - యువతరమా ॥స్నేహి॥

1. తోడు నీడ లేని -నను చూడవచ్చెను- జాడలు వెదకి జాలి చూపెను
పాడైన బ్రతుకును బాగుచేసెను- ఎండిన మోడులె
చిగురించెను ॥వినుమా॥
2. దాహము కోరి నే దూరమరిగితి - మరణపు మారా దాపురించెను
క్రీస్తే జీవం మధురమాయెను- క్షీర ద్రాక్షలు సేద దీర్చెను ॥వినుమా॥
3. బాధలలో నన్ను ఆదరించెను- శోధన లందు తోడు నిల్చెను
నా మొరలన్నీ ఆలకించెను- నాభార మంతయు తొలగించెను॥వినుమా॥

## 679

అశ్చర్యమైన ప్రేమా- కల్వరిలోని ప్రేమ- మరణము కంటె
బలమైన ప్రేమది- నన్ను జయించె నీ ప్రేమా ॥ఆ॥
1. పరమును వీడిన ప్రేమా- ధరలో పాపిని వెదికిన ప్రేమా
నన్ను కరుణించి- ఆదరించి - సేదదీర్చి నిత్యజీవమిచ్చె ॥ఆ॥
2. పావన యేసుని ప్రేమా - సిలువలో పాపిని మోసిన ప్రేమా
నాకై మరణించి - జీవమిచ్చి జయమిచ్చి- తన మహిమనిచ్చె ॥ఆ॥
3. శ్రమలు సహించిన ప్రేమా - నాకై శాపము నోర్చిన ప్రేమా
విడనాడని ప్రేమది - ఎన్నడు ఎడబాయనిది ॥ఆ॥
4. నాస్థితి జూచిన ప్రేమ - నాపై జాలిని జూపిన ప్రేమా
నాకై పరుగెత్తి కౌగిలించి - ముద్దాడి కన్నీటిని తుడిచే ॥ఆ॥

## 680

ప: ఊహల కందని లోకములో-ఉన్నత సింహాసన మందు
ఉంటివిగా నిరంతరము-ఉన్నతుడా సర్వోన్నతుడా ॥ఊహల॥
1. సెరూపులు దూతాళి పరిశుద్ధుడని-స్వరమెత్తి
పరమందు-పాటలు పాడెడి పావనుడా-హల్లెలూయా (4) ॥ఊహల॥
2. నీ శిరము ధవళముగా-పాదములు ప్రకాశముగా-నేత్రములు

గూర్చుచు మాలోన- శోభిల్లు యేసును జూపుదుము ॥దే॥

## 683

ప: కుమ్మరీ ఓ కుమ్మరీ -జగదుత్పత్తి ధారీ
జిగటమ నైన నా వంక -చల్లగ చూడు మయా...

1. లేఖన మందలి పాత్రలు-యేసుని స్తుతియించిరి
నన్ను ఆమంటి పాత్రగా-మార్చివేయు మయా ॥కుమ్మరి॥
2. పనికి రాని పాత్రనని -యేసుని స్తుతియించితి
పొంగి పొరలు పాత్రగా-మార్చివేయు మయా ॥కుమ్మరి॥
3. సువార్తలోని వార్తలన్నీ-స్వామియేసుని పొగడుచుండ
సాక్షిగ నుండు పాత్రగ జేసి-సకలంబు నొసగు తండ్రి ॥కుమ్మరి॥
4. వెలలేని పాత్ర నన్ను -కొనువారు లేరెవ్వరు
విలువైన నీదు రక్తంబుతో- గెలుపొందగా జేయు ॥కుమ్మరి॥

## 684

నా ప్రాణమా నా బలమా- దేవుని క్రియలను ధ్యానించుమా
హల్లెలూయ, హల్లెలూయ, హల్లెలూయ, హల్లెలూయ

1. తన రెక్కలతో కప్పెనిను- తన బాహువులతో చుట్టెనిన్ను ॥హల్లె॥
2. పాపములన్నిటి క్షమియించెన్-సంకటములను బాపెనుగా ॥హల్లె॥
3. ఆ ప్రభు నీ హృది వెలసెనుగా- తన ఆత్మతో నిను నింపెనుగా ॥హల్లె॥
4. నీ హృదివ్యధలను తొలగించెన్- నిత్య సమాధానము నొసగెన్ ॥హల్లె॥
5. శోధన లన్నిటిని తప్పించెన్- శ్రమలను బాపి ఆదరించెన్ ॥హల్లె॥
6. అక్కర లన్నిటి తీర్చెనుగా- గండము లన్నిటి బాపెనుగా ॥హల్లె॥
7. ఆయన నీతి సదానిలుచున్-ఆయన కృప నిరంతర ముండును ॥హల్లె॥
8. నీ కొరకై తన రక్త మిచ్చెన్-మరణమున్ గెల్చి విజయ మిచ్చెన్ ॥హల్లె॥
9. ఆయన పొందిన గాయములె- కలిగించెను నీకు స్వస్థతను ॥హల్లె॥

10. పరమ నివాసము సిద్ధమాయెన్–మేఘముపై ప్రభురానై యుండె ॥హల్లె॥

## 685

ప.: నింపుము నను నీ బలమందు–నీరైనది నా ప్రాణమిలన్ ఔ
నిజముగ నీ వాక్యముచేత–నిలుపుము, స్థిరపరచుము దేవా ॥నిం॥

1. నే కృంగి యుంటిని యీ భువిలో–నీరైన ప్రాణము కారెనుగా
నీ జీవ బలమిడి నన్నిపుడు–ఉజ్జీవమిడి రక్షింపుమయా ॥నిం॥

2. నీ కెరుక జేసితి నా పనులు–నీ వాక్యముతో బ్రతికింపు మయా
నీ మార్గముననే నడచెదను–నీ ధ్యానముననే స్థిరపడెద ॥నిం॥

3. కపటంబు మార్గంబులనుండి–కృపజూపి దూరపరచు మయా
అపరాదిని నను క్షమియించి–ఉపదేశమిడి స్థిరపరచు మయా ॥నిం॥

4. నీ ఆజ్ఞల మార్గముననే–నే హత్తుకొని యిల నడచెదను
నీవే నా హృదిలో జీవింప–నే సిగ్గు నొందను నా దేవా ॥నిం॥

## 686

పల్లవి:అద్భుత దేవుడు– ఆలోచనకర్త
ఆ యేసే మా దేవుడు – ఆశ్చర్యకరుడు (2సార్లు)

1. నీటిని రసముగా మార్చిన యేసు
నీటి మీద నడచిన యేసు
ఐదు రొట్టెలు రెండు చేపలు
ఐదు వేలకు పంచిన యేసు ॥అద్భుత॥

2. రోగులను బాగుచేసిన యేసు
మూగకు మాట నిచ్చిన యేసు
కుంటికి కాళ్ళు నిచ్చిన యేసు
గ్రుడ్డికి చూపు నిచ్చిన యేసు ॥అద్భుత॥

3. మృతులకు జీవము నిచ్చిన యేసు
మృత్యువునే జయించిన యేసు
మార్గము నిత్య జీవము తానే

సత్యము తెల్పిన యేసునాధుడు ॥అద్భుత॥

## 687

దేవ నీ ఆవరణం– మాకెంతో శ్రేయస్కరం
ఒక ఘడియ యిచట గడుపుట మేలు
వేయి దినముల కంటెను

1. అద్భుత కార్యములు ఆ.....
జరిగించు దేవుడవు ఆ .......
అనవరతము నీ మహిమలు పొగడ
మమ్ము నీలో నిలుపుమయా–ఆత్మతో సత్యముతో
ఆరాధించగ మనస్సుతో అల్ఫా ఓమేగయు
ఆత్మరూపుడవు ఆనందించగ నీ ఒడిలో ॥దేవా॥

2. అత్యంత పరిశుద్ధమౌ ఆ...
నీదు గుడారమున ఆ ....
నివసించుటకు యోగ్యత నొసగి మమ్ము
హెచ్చించితివి నీ దయన్
జుంటి ధారల కన్నను– తేనె మధురిమల కన్నను
శ్రేష్టమౌ నీదు వాక్కులచేత– మము తృప్తి పరచుమయా ॥దేవా॥

3. పరిశుద్ధ సన్నిధిలో ఆ..... ఆ..... ఆ.....
పరిశుద్ధాత్ముని నీడలో ఆ......ఆ..... ఆ.....
పరిపూర్ణ హృదయముతో
పరివర్తనముతో ప్రభునే ప్రస్తుతించెదం
మా దేహమే ఆలయం–కావాలి నీకే నిలయం
ప్రాణప్రియుడవు –పదమున చేరితివి

ప్రభుయేసు క్రీస్తే అందరికి ప్రభువని-ప్రకటింప భారంబునిమ్ము

2. నాదు మోకాళ్ళే సడలి యుండగా-బలపరచుము ప్రార్ధింపను
లోకాశలతో హృదయం నిండియుండగా -నీ కరములతో తాకుము
నాదు విశ్వాసం సన్నగిల్లెను-నీ వాక్కుతో నన్ను నింపుము
నాదు పాదములే లేడి పాదములై-నీకొరకై పరుగిడ నిమ్ము
ప్రభుయేసుక్రీస్తే అందరికి ప్రభువని-ప్రకటింప భారంబునిమ్ము

3. సీయోనులో సమాధానము-నీప్రభువే యేలుచున్నాడని
ప్రకటించుము సాగిపోవు పాదముల్- నీ సన్నిధిలో మనోహరములు
రాజవంశములో యాజకుడనుగా నీ గుణాతిశయములను ప్రచురింపను
పరిశుద్ధునిగా నన్ను తీర్చి యుంటివి- నీ స్వాస్థ్యముగా నన్నుచేసికొంటివి

## 690

పరమ తండ్రి నిన్ను కీర్తంతును
నా ప్రేమ, నా స్తుతి నా ఆరాధన నీకే
పరమ తండ్రి నిన్ను కీర్తింతును

పరమ పుత్ర ఆశ్చర్యకరుడా
కడుగు నాలోనిపాపం
నింపు నీ ఆత్మనాలో నుంచుము
నన్ను కరుణించు ప్రభో!
పరమాత్మ శాంతి దూత రమ్ము
నడిపించు దారి చూపు
ఈ లోకంబులోన ॥పరమ॥

## 691

ప. యేసుని రక్తమే జై జై జై
యేసుని రక్తమే జై జై ప్రభు
॥యేసుని॥

1. యేసుని రక్తమే ముక్తి మార్గము
నా పాపమంతయు పరిహరించెన్
2. యేసుని రక్తమే యేక మార్గము
నిండు నెమ్మదితోనింపె నన్ను॥
3. యేసుని రక్తమే సత్యమార్గము
సంతోష మిచ్చి స్థిరపరచెను॥

## 692

ప: ఇదిగో మీరాజు ఏతెంచు చున్నాడు మీ తలలెత్తుడి
సమీపమాయె- మీ విడుదల-ధైర్యము నొందుడి ॥ఇదిగో॥

1. యుద్ధములు కలహములు వైరములు-నిందలు హింసలు

అపవాదులు అంతమునకు సూచనలివే మేల్కొని యుండుము ॥ఇదిగో॥

2. అక్రమము అవినీతి ప్రబలుచు–అందరి ప్రేమలు చల్లారెను
అంతము వరకు కాపాడుకొమ్ము మొదటి ప్రేమను ॥ఇదిగో॥

3. చిగురించుచున్నది అంజూరము– ఏతెంచి యున్నది వసంతము
ఉరివచ్చినట్లు అందరిపైకి అంతము వచ్చును ॥ఇదిగో॥

4. ఎల్లప్పుడు ప్రార్థన చేయుచు– మత్తును చింతను వీడుము
విశ్వాస ప్రేమ రక్షణ్యములు ధరించి యుండుము ॥ఇదిగో॥

## 693

ప: యేసు చావొందె సిలువపై– నీ కొరకే, నా కొరకే
ఎంత గొప్ప శ్రమనోర్చెను– నీ కొరకే, నా కొరకే ॥యేసు॥

1. నది వలె యేసు రక్తము–సిలువలో నుండి ప్రవహించె
పాపము కడిగె మలినము తుడిచె–ఆ ప్రశస్త రక్తమే ॥యేసు॥

2. పాపము కడిగె మలినము తుడిచె– ఆ ప్రశస్త రక్తమే
నీ ఆత్మ తనువుల శుద్ధిపరచుకో– క్రీస్తు యేసు రక్తములో ॥యేసు॥

3. పాప శిక్ష పొంద తగి యుంటిమి– మనశిక్ష ప్రభువే సహించెను
నలుగగొట్ట బడె పొడవ బడె నీకై–అంగీకరించు యేసుని ॥యేసు॥

## 694

సిలువ రక్తధారలు ప్రవహించుచున్నవి
ఎవరైనా దానిలో మున్గిన శుద్ధి నొందెదరు
నే నమ్ముదున్ నే నెరుగుదున్ యేసు నా కొరకు
నేనమ్ముదున్ నేనెరుగుదున్ యేసు నీ కొరకు
సిలువలోన బలియాయె నన్ను రక్షింపను

విడువని ఎడబాయని - తండ్రిని నమ్మాలి
దైవ సన్నిదే - పెన్నిధిగా కోరాలి

5. శక్తిమంతుడు - క్రీస్తు దేవుడు
సిలువమోసిన - తెరవు గాంచుమా
సకల పాపం మాయమై - మహిమ బ్రతుకుగాంచెనే
శ్రమ జీవనమే - ఇల సార్థకమని తెలుసుకో

రచన : మన్నవ. రాజకిశోర్
కార్యదర్శి. ఎ.ఇ.యల్.సి.

## 698 ప్రతిజ్ఞ గీతం

పల్లవి : ఈ సంఘము - యేసు దేహము
సువిశేష లూథరన్ సంఘు - సౌధము
సంఘటితమై - సరాగాలతో
సంఘటితమై - సురాగాలతో
కలసికట్టుగా - వెలసినట్టుగా

1. సంఘపు పునాదులు - భగ్నమైనను
సంఘపు ప్రాకారం - భగ్నమైనను
సర్వశక్తిమంతుడు యేసు - సాయముండగా
కో . కట్టుదాం! మరల కట్టుదాం! ॥ఈ సంఘము॥

2. పిశాచాల పీడల - నిశిధాలు
పారిపోవు మంత్రమే - ప్రభు వాక్ స్వతంత్ర్యము
నాదుదేసు చూపు - సాధు మార్గము
కో . కట్టుదాం ! మరల కట్టుదాం ! ॥ ఈ సంఘము ॥

3. వాక్యమే స్నేహితా ! - ఐక్యమార్గము
విశ్వాసమే మనలో - విజయ శ్వాసగా
యేసే మనకు - మంచి కాపరిగా
కో . కట్టుదాం ! మరల కట్టుదాం ! ॥ ఈ సంఘము ॥

సాగిపోదునో ప్రభో !

॥ సంపదలనోసగి – సంమృద్ధినియ్య

సంతోషమియ్య – వచ్చితివే ॥ 2 ॥ ॥ ఆంతర్య ॥

రచన : రెవ. డా. వి.ఇ. క్రిష్టాఫర్

ప్రెసిడెంట్, ఎ.ఇ.యల్.సి.

## 704 దివి నుండి భువికి

పల్లవి : దివినుండి భువికి – ప్రభుయేసు

దిగివచ్చేనా కొరకే యిలలో

మదిలో చెలరేగే – ఊహలలో

అలలై వుప్పెనలా – ఉప్పొంగె

1. వర్ణించలేని ప్రభుప్రేమ

పంచెదను నేను అందరితో

॥ వూహించలేని ఆనందం

వివరించెద నేను అనుక్షణము ॥ ॥దివినుండి॥

2. రూపాంతర అనుభవమందు

సంపూర్ణ అర్పణగా మారి

॥ ఆత్మాభిషేకపు సాక్షంతో

సాగెదను ప్రభు నీ పాలనలో ॥ ॥దివినుండి॥

3. కోతకాలము గడిచిపోయినది

గ్రీష్మకాలం జరిగిపోయినది

॥వినిపించె పావురపు స్వరము

కనులారా చూచెద ప్రభురూపం ॥ ॥దివినుండి॥

రచన : రెవ. డా. వి.ఇ. క్రిష్టాఫర్

ప్రెసిడెంట్, ఎ.ఇ.యల్.సి.

((( ))))